ఆంధ్రపత్రిక ✱ సారస్వతానుబంధం

1952 సం॥ నవంబరునెల 23-వ తేదీ, ఆదివారము

కథానిక

దగ్గరచుట్టం

శ్రీ వేముల వేంకటఅప్పారావు

రామం, సరోజా-ఇద్దరూ ఒకరి నొకరు ప్రేమించుకున్నారు అయితే, ఈ ప్రేమ మధ్యలో పుట్టలేదు లైలా మజ్నూల లాగు వాళ్ళిద్దరూ బాల్యం నుండీ ప్రేమించుకున్నారు ఈ మధ్య కొందరు రచయితలు ప్రేమకిబ్బానికి ఏవో అలౌకికమైన, పారమార్థికమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే వీళ్ళిద్దరి మధ్యా పుట్టినప్రేమ అటువంటి అపాధారణమైన తిరగతికి చెందిన ప్రేమకాదు. ఇద్దరూ పెద్దయి, పెళ్లి చేసుకొని, సౌఖ్యంగా కాలక్షేపం చేయాలనే వాళ్లు చిన్నతనం నుండీ అనుకునే వాళ్లు అంతే!

అసలు-సరోజ పుట్టినప్పుడే రామానికి భార్యగా నిర్ణయించబడింది. ఆ యిద్దరు పసివాళ్లూ ఆడుకుంటూంటే చూచిన పెద్దవాళ్లు "ఈడూ, జోడూ సరిపడింది. బుద్ధిమంతులు" అనుకునే వాళ్లు. అటల్లో ఓడిపోయి, రొప్పుడన్నా రామం సరోజను కొడితే ఆ పిల్ల "ఊఁ!ఊఁ!ఊఁ! బావ కొట్టాలు!" అని మేడ మీద నున్న తల్లిదగ్గరకో, తండ్రి దగ్గరకో పోయేది. అప్పుడు వాళ్లు "తప్పుకాదూ! మొగడు పెళ్లాన్ని కొట్టొచ్చా?!" అనేవాళ్లు. లేకపోతే "ఛీ! మొగడు కొడితే మా దగ్గర యేడుస్తావుటే!" అనేవాళ్లు. చెప్పవచ్చే దేమిటంటే, ఆ యిద్దరి దాంపత్యమూ యేనాడో నిర్ణయించబడింది. ఎవ్వే! వాళ్లిద్దరకూ మూడ్లేశేవారడి!

రామం తన ఆరవసంవత్సరం నుండీ మేనమామల యింట్లోనే పెరిగాడు. ఎందుచేతనంటే, రామం తలిదండ్రులు (అప్పటికి రామానికి ఆరేళ్లే వయస్సు) ఓ పారి పేడుకపడి బొంబాయిమీదా లని బయలుదేరారు. ఎవరో దుర్మార్గులు రైలుపట్టాలు తొలగించిన కారణంగా మధ్యత్రోవలోనే మెయిల్ బండి తిరగబడిపోయింది. ఆ ప్రమాదంలో రామం తలిదండ్రులతో పాటు మరుగుంటిదిరో. తమ నిండుప్రాణాలను పోగొట్టుకున్నారు. ఆ దంపతులకు పాపం రామం ఒక్కడే కొడుకు. పైతృకమైన శరస్తిరాస్తులు కలుపుకుని రామానికి రావలసింది ఇమారుగా పదిహేను వేలవరకూ వుంటుంది. రామం మేనమామగారు ఆ ఆస్తిని కంటిలో కత్తులుంచుకుని, రక్షించి వృద్ధిచేశారు.

శ్రీనివాసరావుగారు (అంటే రామం మేనమామ) ఏలూరులో సబ్‌కలెక్టరుగా పనిచేశేవారు. ఆయన చండశాసనుడనీ కిరోగ్రుటకుడనీ, ఎంగిలిచేత్తో కాకిని తోలని రకమనీ, పేరు సంపాదించుకున్నాడు. తనపాతికేళ్ల సర్వీసులోనూ ఆయనదగ్గర దగ్గర ఓ ఏడెనిమిదేళ్ల వరకూ పనిచేశాడు. ఒక దివ్యమైన మేడ కట్టించుకున్నాడు. కాని ఆయనభార్య పాపం నిత్యమూ అనారోగ్యంతో బాధపడుతుండేది జ్వరమో, తలనొప్పో ఏదోఒకటి ఎల్లప్పుడూ ఆమెను ఆశ్రయించుకుని వుండేది. ఆ దంపతులకు ఐదుగురు సంతానం పెద్దవాళ్లునలుగురూ మగపిల్లలు ఆఖరుది సరోజ.

ఇంత చండశాసనుడూ, కర్కోటకుడూ కూడా-రామం ఆస్తిలో ఓ గడ్డిపోచఅయినా కాజేయలేదు. రామానికి తనపిల్లల్లో పాటుగానే చదువుసంధ్యలు చెప్పించాడు. చదువులకైన ఖర్చులన్నీ తానే భరించాడు. తాకట్టులమీద రామం ఆస్తిని వడ్డీలకు త్రిప్పి-రామం తన ఇరవైవయేట బి. ఎస్ సీ. పట్టా పుచ్చుకునేసరికి అతని పదిహేనువేలూ ఇరవైవేలుగా జేసి అతని ఆస్తి అతనికి అప్పజెప్పాడు. పాపం, అతని చెల్లెలు ఎప్పుడూ స్వప్నంలో కనుపించి "అన్నయ్యా! పిల్లవాడు భద్రం! యేం చేస్తావో? నీదయ!" అనేదట.

రామానికి సరోజనిచ్చి పెళ్లిచేశారు. ఉభయ ఖర్చులూ తానే భరించాడు. బాగానేవుంది బిలే-ఇంతివరకూ నేను చెప్పింది కథకానేకాదు. ఉపోద్ఘాతం. అసలు కథకు ఉపక్రమిస్తున్నా!

పెళ్లిచేసుకున్న తర్వాత ఆదంపతుల ప్రేమ మరింత దృఢమైపోయింది ఇద్దరూ రామం యింట్లో పేరిటకాపురం పెట్టారు. చిలుకా గోరువంకలా ఆడుతూ పాడుతూ కాలక్షేపం చేసేవాళ్లు సినిమాలకు వెళ్లేవారు షికార్లు సేవించేవాళ్ళు. పార్కులకు పోయేవాళ్ళు.

ఓ ఏడాది గడచింది రామం ఏలూరులోనే రివిన్యూ ఇన్‌స్పెక్టరు అయాడు. తరచుగా పొరుగూళ్లకు డ్యూటీమీద వెళ్ళవలసివచ్చేది ఇంట్లో సరోజ ఒక్కత్తే ఉండలేక పోయేది కాని, రామం మాత్రం ఏం చెయ్యగలడు? ఉద్యోగ ధర్మం అలాంటిది. అందులోనూ సర్కారు నౌఖరీ అన్న తర్వాత "ఊ! నిప్పల్లో దూకాలి" అని అధికారులు ఆజ్ఞాపిస్తే "చిత్తం! హుజూర్!" అనాలి!

"ఇంట్లో ఒక్కతెనూ ఉండలేక పోతున్నా! భయంవస్తోంది!" అనేది సరోజ.

"అయితే నన్నేం చెయ్యమంటావ్? ఇలిట్లో ఇరవైఖాళ్లు గంటలూ కూర్చుని కుండల్లో గుడ్డాలు తోలితే తినడానికెక్కడ నుండి వస్తుంది? మీ బాబు పోషిస్తాడా?" అనేవాడు రామం.

"మా బాబు పోషించినంతకాలమూ పోషించారు ఎల్లకాలమూ పోషించడానికి-వాళ్ళకేం పట్టిందీ? వాళ్లకూ పిల్లలున్నారు," అనేది సరోజ. రామం మొదట్లో విసుక్కునేవాడు. తర్వాత చిరాకుచూపి, కోపపడి, నోటికివచ్చినట్టల్లా ప్రేలి, నానాహంగామా చేసేవాడు.

ఆఖరుకు-భార్య పోరు పడలేక రామం ఓ ముసలమ్మను వంటకు పెట్టాడు. ఆ ముసలమ్మకు 'నా' అన్నవాళ్లెవరూ లేరు రెండుపూటలు భోజనంపెట్టి, నెలకు అయిదు రూపాయల జీతమిచ్చి, ఏడాదికి మూడు సైను పంచెలు యిస్తానన్నగానే ఆ వంటలక్క కొండంత సంతోషించింది రామం బాగా ఆలోచించి ఆ వంటలక్కను కుదిర్చాడు. సరోజకు నెల మసిలింది. ఇకముందు ఆమె వంటా, పెంటా చేసే స్థితిలో లేదు. అంతేకాక, రామం ప్రతినెలా కనీసం పదిరోజు అన్నాయింటిపట్టున వుండడు. సరోజ రాత్రులప్పుడు ఛడుసుకునేది. కన్నుమూస్తే దయ్యాలూ, భూతాలూ కనిపిస్తుండేవిట! పాపం!

ఉద్యోగం అయిన తర్వాత రామం పూర్తిగా మారిపోయాడు. కక్కుర్తికి అతను తన మేనమామను మించి పోయాడు. డ్యూటీమీద పల్లెటూళ్లకు వెళ్ళినప్పుడల్లా నేతి డబ్బాలూ, నూనె డబ్బాలూ, పప్పులూ, ధాన్యమూ వయాన్నో, భయాన్నో తెచ్చేవాడు. తన చేతితో కానీ ఖర్చుపెట్టవలసి వచ్చే సరికి ప్రాణాలు కడపట్టేవి! మునుపటిసినిమాలు చల్లబడ్డాయి! షికార్లు సన్నగిల్లాయి! అసలు మునుపటి రామమే పూర్తిగా మారిపోయాడు. అతనికి ఈనాడు కావలసింది ఒక్కటే వస్తువు! అదిడబ్బు! డబ్బు !! డబ్బు !!!

చిన్నప్పటినుండీ ఒకరి నొకరు బాగా అర్థంచేసుకొని, ప్రేమించుకొన్న ఆ దంపతులకు ఒక్కవిషయంలో భేదాభిప్రాయాలు వచ్చాయి!

సరోజ పదిమంది బంధువులలోపుట్టి పెరిగిన పిల్ల. తన ఇంటికి పదిమంది బంధువులూ, స్నేహితులూ రావాలని కోరేమనిషి. రామం అలాకాదు. అతడు ఒంటెత్తుమనిషి. తనూ, తనఉద్యోగమూ, తనడబ్బూ, తనసుఖమూతప్ప అతనికి బయటి ప్రపంచంతో ప్రమేయ మే లేదన్నట్టుగా వుండేవాడు. సరోజకు ఇది పొడకిట్టేది కాదు. తత్రాపి— సరోజ ప్రవర్తన రామానికి నచ్చేదికాదు.

"ఈ చుట్టాలతో నేను ఛస్తున్నా! వీళ్ళందరినీ మేపలేక నా తలప్రాణం తోకకొస్తోంది!" అనేవాడు రామం

"వాళ్లేమీ గతిలేక మనయింటికి రావడంలేదు. పదిమందిలో పుట్టి, పదిమందిలో పెరిగితే మీకూ తెలిసొచ్చేది" అని సమాధానమిచ్చేది సరోజ.

"నీ నోటికి ఎంతమాటవస్తే అంత మాటా వినిపిస్తున్నావ్! చిన్నతనమని ఊరుకుంటున్నకొద్దీ దుడుకుతన మెక్కువై పోతోంది. కాస్త నోరుసంబాళించుకొని మాట్లాడడం నేర్చుకో!" అనేవాడు రామం.

"నేను వాళ్ళ కెవరి నీరమ్మని బొట్టూ, కాటుకా పెట్టి పిలవడంలేదు. "మీయిళ్ళకు నేను రావడంలేదు. కాబట్టి మీరూ మా ఇళ్ళకు రావద్దు" అని మీరే వాళ్ళముఖాన చెప్పండి అలా చెప్పడం మీకు చిన్నతనంగా వుంటే "బంధువులూ, స్నేహితులూ రాకూడదు!" అని ఓబోర్డుకట్టండి— మీ 'సైన్' బోర్డుదిగువన" అనేది సరోజ. రామానికి తిగలరానిచోట తిగిలేది అతడు కొరకొరలాడేవాడు.

ఈ తగాదాలు రోజూ వుంటూంటేవి. ఎవళ్ళో దగ్గర వాళ్ళూ, దూరపు వాళ్ళూ-"నేను ఫలానా! నేను ఫలానా!" అంటో రావడమూ, వచ్చినవాళ్లు వాలుగైదురోజులు తిష్ఠ వెయ్యడమూ, వాళ్లు వెళ్ళిపోయిన తర్వాతి వాళ్ళు రావడానికి సరోజే కారణమయినట్టు రామం ఆమె మీద కారాలూ మిరియాలూ నూరడమూ అయింట్లో ఓ కార్యక్రమం అయిపోయింది నెమ్మది నెమ్మదిగా వీళ్ళ యీ పోట్లాటలుబంధువుల చెవులవరకూ ప్రాకాయి. క్రమశః రామం యింటకి చుట్టమనేవాడే రాకుండా పోయాడు అంతటితో రామం ప్రాణం తెప్పరిల్లింది. సరోజ లోపల్లోపల రామాన్ని అసహ్యించుకు నేదికాని, ఆడది ఆడదే!

ఓనాటి సాయంత్రం రామం ఆఫీసు నుండి యింటికివస్తో ఓ వలజైవీళ్ళ నడివయస్సులోవున్న వగ్గినివంట పెట్టకవచ్చాడు. తల గొరిగించివుంది. ఎడిసెత్తిమీద గోప్పాదిమంతజట్టు, పిలక

(6 వ పేజీ చూడుడు)

ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారి గురువారం సాయంత్రం ఆర్ట్సు కళాశాలవద్ద ఆవిష్కరించిన "హిందూ-ముస్లిం ఏక్‌హో" అనే చిత్రపటము కాపీ శ్రీ కె వి. వైద్యనాథన్ చిత్రించిన ఈ పటము ఒరిజినల్ కాశ్మీరులోవుంది.

సజ్జనమాళ్ళు

ఒకనాడు

— శ్రీ ఖర్ —

"ఏదమ్మా చిట్టీ మనవెనకింట్లో, పీసాతో పి. టి చెక్కలున్నాయి. ఇట్లా తేఅమ్మా ఒకటి" అని అంటూ అప్పుడే మధ్యాహ్నం భోజనం చేసాక ఈజీ చేర్ లో కూలబడుతూ అన్నాను. ఆ వేళ మా తాడుమీరటంవల్ల ఆయాసం ఎక్కువయిపోయింది అది పడి వేసవిఅయినా మధ్యాహ్నం వీచుతున్న వేడిగాడుపులు మా యింటికి ఎదురుగావున్న తోటనుండా రావటం వల్ల అవి చల్లగానేఉన్నాయి చిట్టి తెచ్చిన చెక్కలు నమిలుతూ చిన్నకునుకు తీద్దామనుకున్నాను. కాని చిట్టి మాత్రం కదలలేదు. "ఏంటిరా, అన్నయ్యా; పోనీలేరా; సుబ్బులువచ్చింది దాంతో చింతపిక్కలు ఆడుకుందామని నేను అనుకుంటూవుంటే".. ... చిట్టి గుసుగుసలాడింది.

"మా అమ్మవికావూ; తెచ్చిపెట్టమ్మా" నేను బ్రతిమాలుతూ అన్నాను. "తెచ్చేనాక నీయిష్టం; కావలసినంతసేపు ఆడుకో. నేనవి కావలపు పగలమ్మా ఎంత ఆడినా తరగదు. పెళ్ళు చప్పున పోయి తీసుకురా; పోఅమ్మా"

"ఏం; ఆ కిష్టిగాడు నడవలోఅల్లా గంతులేస్తున్నాడు గదా, వాడితో చెప్పరాదూ?"

"ఇదిగో, నేచెప్పలేమొన్న; వాడు పరమమొండిలో ఫస్టురకమని? నువ్వైతే నేను చెప్పినట్టే చేస్తావనేకదూ, నువ్వు ఎప్పుడు ఎవికోరితే అది తెచ్చి ఇస్తూంది? వెళ్లమ్మా మరి, ఈపాటికి తెచ్చేసేఉందువే" నేను కొంచెం విసుగుకనబరుస్తూ అనేసరికి చిట్టిపెత్తి బడింది.

"ఉండమ్మా సుబ్బులు, నేనిప్పుడే ఓ నిముషంలో తిరిగివస్తాను; ఈలోగా నువ్వు ఆ పంచలో బోను పెట్టి క్రింద ఎడమవైపు తూనుతో చింతపిక్కలు దానిప్రక్క నేవామనగుంటాల పీట ఉంది చూపావూ, అవి తీసి వుంచు" అంటూ చిట్టి వెనకింట్లోకి పరుగెత్తింది పోతూ, పోతూనడవలో ఆడుకుంటూన్న కిష్టిగాడికి ఓ చిన్ని టెంకిజెల్లకొట్టి మరీ చక్కాపోయింది "అపలేకోతి; పయిగా నిప్పుతొక్కింది" అన్నట్టు కిష్టిగాడి ఆత్మాభిమానం ఆ జెల్లతో చివుక్కుమంది.

"చూసావురా అన్నయ్యా, అక్క ఎట్లాకొట్టిందో తిలపగిలేట్టు" అని ఫిర్యాదుచేస్తూ కిష్టిగాడు నాముంగు తియారయాడు

"ఓ, చూడకేం పోంలా" అన్నాను నేను.

"పోనీలేరా; నీకంతా-హాస్యమేను. బొడిపి దేరిందో ఏమో?"అని అంటూ తల తణుముకున్నాడు మా వాడు. వాడి నటన చూసి పరికి నాకు నవ్వు ఆగింది కాదు.

"వెధవ నేమం; ఆ పాటి దెబ్బకి బొడిపి దేరుతుందేం? నీ నేస్తం కిష్టిగాడితో, మన తోటలో జేడి చెట్టు క్రింద జేడి పలుకుల కని గొఱ్ఱుపోతు పందాలు ఆడినప్పుడు ఏ బొడిపి ఉండదు ఏంరా?"

"ఏజే కదన్నయ్యా?" అంటూ ఇంతలో మా చిట్టి వచ్చి నాకు చెక్క అందిస్తూ అంది. "పందాల పోటీలో కాస్తే పీడి ప్రక్క పందమే కాయాలన్నయా. ఒడ్డేమూ, పందెం మనదే అనుకో మొన్న నేను యిందనుకున్నావ్? నా నేస్తం కామేశ్వరి ఉందికదూ.. .. ..."

"కామేశ్వరి; ఏ కామేశ్వరీ?" నేను మధ్యలో అడ్డు తగిలాను చిట్టి నేస్తాలలో డెబ్బయ్ మంది కామేశ్వరులు ఉన్నారు; వాళ్లలో ఏ కామేశ్వరో నాకు తెలియలా.

"మన సుబ్బయ్య పంతులుగారు ఉన్నారుకదూ?.. ."

"ఏ సుబ్బయ్యగారే?"

"అబ్బా! మన మామయ్యగారి ఇంటికి ఎదురుగా నిల్చుంటే, ఎడమ వైపు వాలుగో ఇంట్లో ఉన్నారు సుబ్బయ్య అవధాన్లుగారు నీకు తెలియదూ"

"ఎవరే, ఆ అడ్డెడుపడి అవధాన్లుగారా ఏమిటి?"

"అడ్డెడు పడో; తవ్వెడు పడో నాకు తెలియదు" చిరాకుతో అంది చిట్టి.

"అతడేనే, అక్షయ్య పాత్రగాడు"

"ఆ, ఆ, అతడేకాని అదేమిరా అడ్డెడుపడి, అక్షయపాత్ర అంటావు?"

"బాగుంది; నీకు తెలియదులే ఆ, అయితే ఏ మయిందీ?" నేను తిరిగి తొలి విషయానికి వచ్చాను.

"ఏమిటమ్మా అన్నానూ ... " చిట్టి నా మాటల్లో పడి తను కాబుతూన్న విషయం మరచి పోయింది. కాని వెంటనే జ్ఞాపకం తెచ్చుకుంటూ అంది "ఆ, ఆ, అయితే మా నేస్తం కామేశ్వరి ఉందికదూ, అది వాళ్ళ అన్న పేరిపెట్టి కొట్టునుంచి కొబ్బరుండలు కొనుక్కొని వస్తున్నారు. ఇటు తిన్న నేను, తమ్ముడు మనతోటలో నిమ్మగోరింటపూలు కోసుకొని పెట్టున్నాం. కాళ్ళకేతుల్లోని కొబ్బరుండలు తూనే పరికిస్తూ తమ్ముడికి నోరు ఊరిపోయింది. పాటిని ఎట్లాగయినా కాజెయ్యాలనుకున్నాం. కాని "ఎట్లా కాజెయ్యటమా" అని ఆలోచించగా నాకు బలే మంచి ఉపాయంతట్టింది. తమ్ముడితో పోటీకి సిద్ధంగా ఉండమని చెప్పి అప్పటికి నాదగ్గరసావచ్చిన కామేశ్వరిని మాటలలోకి దించాను.

"ఏమే కామీ, ఎక్కడినుంచేవే?" అన్నాను, వాళ్ల బాబాయ్ ఓకానీ ఇస్తే దానితో కొబ్బరుండలుకొని తెచ్చుకుంటున్నారని అంది. తనతో వచ్చినవాడు వాళ్లన్నయ్యని, ఈ ప్రక్కనే-ఏదోనమ్మాపూర్లు అక్కడ చదువుకుంటున్నాడని అంది. నేను కొంచెంసేపు ఆగి అడిగాను.

"అయితే మీ అన్న మా తమ్ముడికి మల్లె గొఱ్ఱెపోతు పందాల ఆటల్లో పోట్‌చెయ్యగలడా" అని. దానికి అది ఔనంది. అయితే మన కిష్టిగాడితో వాళ్ల అన్న సాలగలడా అని అడిగితే "బాగుందిమ్మా, మా అన్న సాలకపోవటమేమిటి? మీ తమ్ముడిపైతే అసలు ఇట్లే ఓడించగలడు" అంది

"కానీయ్ అయితే పందెంఒడ్డు" అన్నాను. కోసితెచ్చుకున్న ములు గోరింటపూలు నేను ఒడ్డుతాను, కొని తెచ్చుకుంటూన్న కొబ్బరుండలు దానిని కాయమన్నాను ఇంకేం వాళ్ల అన్నని రెండు నిమిషాలలో ఓడించేసాడు మనకిష్టిగాడు. అప్పుడేమయిందో తెల్సా? వాళ్ల అన్న ఓడిపోతాడని గ్రహించి కామి మెల్లగా పరుగుచ్చుకుంది. కాని నేనెక్కడ దాని పేషాలు నాదగ్గరా? ఇంకా రెండుగుళ్ళు పేసిందోలేదో దాని జడపట్టుకొని ఇట్లే ఈడ్చి కొబ్బరుండలు తీసుకొని మరీ పంపించాను వాళ్ల నాన్నతో చెప్తానంది.

"నెప్పుకో లేపు మీనాన్న చెంబు పట్టుకొని మా ఇంటికొస్తే తిన్నగా

(6-వ పేజీ చూడుడు)

కెన్యాలో బ్రిటిష్‌వారి 'గోగ్రహణ కార్యక్రమం.' మావ్‌మావ్ ఉద్యమంతో సంబంధమున్నదనే పాకుతో వారిని శిక్షించేందుకుగాను కైకుయూ జాతివారి పశువులమందలను వశంచేసుకుంటున్నారు.



పైరోలీలో బ్రిటిషు పోలీసులూ, సైనికదళాలూ ఆఫ్రికన్లమీద విరుచుకుపడి కొట్టి, తన్ని, అరెస్టుచేసి కారాగారానికి చేర్చడానికై బండ్లకెక్కిస్తున్న దృశ్యము.

ఏనుగులతో వ్యవసాయం

ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో వ్యవసాయోద్యోగంలో ఒక వినూత్నమైన ప్రయత్నం జరుగుతోంది ఈ ప్రయత్నంగనుక విజయ వంతంగా కొనసాగితే, వ్యవసాయదారుకువున్న అనేక ఇబ్బందులు తీరిపోయి, మార్గం సుగమమౌతుంది.

నిరుపయోగంగా తిరుగుతూ వుండే ఏనుగులనుపూన్చి భూములదున్నటానికి ప్రయత్నించుతున్నారు.

'డిస్కు నాగళ్ళను' (చక్రాల నాగళ్ళు) లోలుపటకాలతో ఏనుగులను పూన్చి ఎలాంటి బంజరుభూములనైనా సునాయాసంగా దున్నివేయగలుగుతున్నారు. ఇటీవల నైనిటాల్ 'టెరెయ్' ప్రాంతంలో ఇలాంటిప్రదర్శనం ఒకటి జరుగుతుంటే ఉత్తరప్రదేశ్ ఆటవికశాఖా ఉపమంత్రి స్వయంగా పరిశీలించారు.

ఏనుగులను వ్యవసాయ రంగంలో వాడటంవల్ల చాలా సౌకర్యాలున్నాయంటున్నారు

ఏనుగు ధర మామూలుగా 4000 రూపాయలకుమించి ఉండదు. సున్నాయాసంగా ఈ జంతువు 80 సంవత్సరాల పరిమితివరకూ పనిచేయగలదు. యంత్రాలకువలే వీటికి అడుగుదల వ్యయంఅంటూ వుండదు.

ఏనుగు రోజువారీ సుమారు 8 గంటల అవధిని, నెలకు 20 రోజులచొప్పున సంవత్సరంలో 8 మాసములు పనిచేయగలదు. ఊరికే పనిలేకుండా ఉంటే తరుణంలో దాన్ని సామానులు కేరవేయటం వగైరాపనులకు కూడా ఉపయోగించవచ్చు.

ఏనుగును పోషించటానికి గూడా ఎక్కువ వ్యయపడవలసిన అవసరం లేదు దానికి రోజుకు ఒక పదిమణుగుల చెఱకుగడలూ, ఒక ఎనిమిదిపౌనుల గోధుమపిండి, ఒక అరపౌను నెయ్యీ ఉంటే సరిపోతుంది. ఆటవికప్రాంతాలలో వీటిని పోషించటం ఇంకాతేలిక. అంతేగాక ఏనుగును వినియోగించుకోవాలంటే కనిష్ట ప్రమాణంలో నూరు యెకరాలకు తక్కువలేకుండా ఉండాలి గనుక, దానిలో ఒకటి రెండు ఎకరాలు దీనిగ్రాసాన్ని ఉత్పత్తి చేయటానికి వినియోగించవచ్చు

అడవులలో తిరుగుతుండే మందలనుంచి ఏనేటా 2 పందల ఏనుగులదాకా పట్టుకుని మచ్చిక చేయగలుగుతరని ఆటవికశాఖవారు చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్ ఆటవిక శాఖలోని ప్రత్యేకోద్యోగి ఒకరు ఈ ఉద్యమం విజయవంతం కావటానికి తీవ్రంగా కృషిచేస్తున్నారు.

దక్షిణాఫ్రికాలో జాతివివక్షతుణ కొనసాగాన్ని ప్రతిఘటించుతున్న 11 వ సత్యాగ్రహదళం. వీరు 'ఆమ్‌జా బాలాలో' అనే అక్షరాలు వ్రాసివున్న నినాదపటాన్ని ధరించి పెరియా రైల్వేస్టేషనులోకి చొచ్చుకుపోతున్నారు. జాలూకావలో 'అమ్‌జాకాలాలో' అంటే 'ధిక్కారం' అని అర్థం.

నోటీసు

లోగడ మా సొసైటీ ఏజంటుగా పని చేయుచుండిన పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా పెనుమంట్ర గ్రామ కాపరస్తుడు మురుమూరి కనకరాజు గారిని ఈ రోజునుంచి మా ఏజంటుగా తొలగించినాము. గనుక వారికి మా సొసైటీకి ఏ విధమైన సంబంధము లేదని యిందుమూలముగా తెలియ చేయనగుయినది

శ్రీ క్రతు రీ,
హిందుస్థాన్ కో-ఆపరేటివు యిన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్,
15-11-1952 కలకత్తా.

రక్త విరేచనములకు

అత్యుత్తమమైన ఔషధము

కుర్చి (Kurchi)లోని ఉత్తమమైన పదార్థముల నుండి శాస్త్రీయంగా తయారైనది.

అనాబిన్

కుర్చి విష్‌మత్ అయోడైడ్ మాత్రలు

రక్తము, జిగురుతో విరేచనాలయ్యే ఎప్పుడు త్వరగా వినియోగింపుము. ఎక్కువ కాలంగా నుంతతో కూడిన రక్త విరేచనాలకు ప్రత్యేక ఔషధము. డాక్టర్లచే సిఫార్సు చేయబడినది.

బెంగాల్ కెమికల్

కలకత్తా : బొంబాయి : కాన్పూరు

ఏజెంట్లు :
యన్. దేశాయ్ గొండరు & కంపెనీ,
41, ఇందరు వీధి, మద్రాసు.

At Half Price

ALLPROOF RADIUM DIAL WITH SECOND Rs. 4/- Rs. 7/-

SMALL FANCY SHAPE Rs 3/- Rs. 7/-
4 J PUCCA R/GOLD Rs 3/- Rs. 23/-
15 JEWELS R/GOLD Rs 3/- Rs. 32/-

SIZE 3/0

5 JEWELS R/GOLD Rs 3/- Rs. 7/-
15 JEWELS PUCCA R/GOLD Rs 3/- Rs. 36/-
TIMEPIECE Rs 15/-
POCKET WATCH Rs. 10/-

29/-

METRO TRADING CO. (WATCH DEPT.)
11/1, Jai Narain ch. lane, Calcutta-9

పాలసుగంధ లేహ్యం

నవ మేహములు మేహబొబ్బలు, మధుమేహము, మధుమేహపు పుళ్ళు, దర్మవ్యాధులు, శుక్ర, మల శుద్ధము, కీళ్ల నొప్పులు మొదలగు వ్యాధులను అరికట్టుటలో అద్భుతమైనది 2 దస్సులు బాలును. 20 తులముల దస్సు రు. 2-0-0. పోస్టేజి ప్రత్యేకము.

వి.సి.ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, (నెల్లూరు జిల్లా.)

బాధ నివారణ పోరాటంలో

డాల్‌సిన్

గురించిన వాస్తవ విషయాలు

కంఠనొప్పి, అనవసరపు యవనాదులకు కెంబడే ఉపశమనకలిగించు నమ్మదగిన ఔషధం డాల్‌సిన్ అని అతిగా పేర్కొనదగిన రసాయనిక పదార్థం అని నిర్ణయించబడినది. డాల్‌సిన్ నేరుగా మలవిసర్జనకు సేవకలేకుండ అది కడుపులోనే నిండిపోకుండ కాపాడుతుంది.

- డాల్‌సిన్ అనువైనవిళ్ళల రూపంలో సులభంగా సేవించదగియున్నది.
- డాల్‌సిన్ క్రమమే తిరోపశమనం కలిగించేట్లు నేర్పుగా తయారుచేయబడినది.
- డాల్‌సిన్ జబ్బుపడిన ధాతువులకు శక్తిప్రసారాన్ని, ప్రాణవాయు ప్రసారాన్నికూడా అభివృద్ధిచేస్తుంది
- డాల్‌సిన్ ఎంతమాత్రం విషకారకమైనదికాదు. గుండెకుగాని, మరే అవయవానికిగాని చెరుపుచెయ్యదు.

వేడి డాల్‌సిన్ వాడిచూడండి. ఆరోగ్యం తెచ్చుకోండి.

డాల్‌సిన్ ఇప్పుడు పెద్ద కెమిస్టులందరి వద్దను పెద్ద స్టోర్ల లోను దొరుకును.

ఇంకేమీలో తయారుచేయబడినది.

NAS 591

డాల్‌సిన్ లిమిటెడ్

(కనడాలో స్థాపింపబడినది)
(మెంబర్ల బాధ్యత పరిమితమైనది.)

గనోక్వెల్

అన్ని సెగలకు గంటలలోగుణము

తయారుదారు శిరాజమండ్రి

దగ్గర చుట్టం

(5-వ పేజీ తరువాయి)

పేపు ముడిచేయబడి వుంది. చెవులకు కుండలాలున్నాయి. నొసట గంధపు బొట్టుంది. ఆకుపచ్చటి కాలువా కప్పుకొని వున్నాడు పచ్చటి శరీరచ్ఛాయ. అజానుబాహు విగ్రహం. కుడిచేతికి ఓ బంగారు కంకణం. రెండు చెవులకూ కలిపి ఎనిమిది స్వర్ణాంగుళీయకాలు! మనిషి క్షుద్ర శ్రోత్రియుడూ ధనవంతుడూ అని ఇట్టే కనిపిస్తోంది

ఇంతి మెట్లెక్కుతూనే రామం "ఏమేవ్! ఏంచేస్తున్నావ్?" అని కేక పెట్టాడు.

పరోజ అప్పటాలు వత్తుకొన్నదల్లా అక్కడి చేత్తుల్లోనే బయటకువచ్చి యిద్దరినీ చూచింది.

"మా అమ్మే! మా అమ్మే! నేనెప్పుడో నీ చిన్నప్పుడు చూశాను. అప్పుడు ప్రేలెడంతే వుండేదానివి-బల్లిపిల్ల లాగు ఓ! నిండు నువిషిరల్లేవుండే! పంతొమ్మిదు! ఇంతకు ముందే పన్నాపిల్లలా?" అని ప్రశ్నల వర్షం గుక్క తిప్పకోకుండా కురిపించాడు. ఎంత బంధుప్రేమ! ఎంత ఆప్యాయత!

భార్యాభర్తలిద్దరూ ఆశ్చర్యంతో ఒకరి ముఖాలనొకరు చూచుకున్నారు ఎవరివ్వకీ పరమ ఛాందసుడిలే వున్నాడనేదిట్టికీ అన్నపంచేహం ఇద్దరినీ భాధపెట్టింది.

"అదేమిటర్రా! అలాచూస్తారేమిటీ? వన్నింకా పోల్చుకోనేలేదూ?" అని ఆయ్య కిపగలబడి నవ్వాడు. నవ్వాపుకుని "అవున్లే! మీరింకా చిన్నవాళ్లాయెను మీకెలా తెలుస్తుందీ? మీనాన్న గారికి తెలుసు. మీ అమ్మగారికి తెలుసు అన్నట్టు మీనాన్న గారూ, అమ్మగారు తిరుపతి వెళ్లారు కదూ?... నేనూ— మీ పెద్దనాన్న గారి రెండవ సంబంధం తాలూకు బావమరది బావను. అమలాపురంనుండి వస్తున్నా! అయితే మీరు వెంకటావధాని పేరే విన లేదన్నమాట" అన్నాడు.

అప్పటికీ పరోజకు కాని, రామానికి కాని అతిడెవలో, ఎందుకొచ్చాడో తెలియలేదు. కాని, రామంమాత్రం తీక్ష్ణత్తుచుట్టుకంకల మనిషిని, అంతగా ఆదరించడంయాచి ఆమె తనను తానే నమ్మలేక పోయింది. 'డబ్బు అలాంటి వస్తువుకదా!' అనుకుంటి "పర్వా గుణా, కాంచన మాత్రయంతే" అని పూరికే చెప్పారా?.

వెంకటావధాని కవి, పండితుడు. అతడు భార్యాభర్తలను మార్చి పెట్టి, ప్రతిరోజూ రాత్రులప్పుడు భాగవతం పారాయణ చేసేవాడు అతని వైదుష్యం కూడా వాళ్లను అతనికి మరీ సన్నిహితులుగా చేసింది రామం పొరుగూళ్ళకు డ్యూటీమీద వెళ్ళినప్పుడు వెంకటావధాని పరోజకు 'చేరోడు-బాదోడు'గా వుండేవాడు. బజారుకు వెళ్ళడం దగ్గరనుండి, నూతి నీళ్ళు తోడడం, వరకూ పరోజకు అన్ని విధాలా సాయం చేస్తుండేవాడు

అతని శ్రోత్రియానికి హద్దూపద్దూ లేదు "అదిగో ఆ వంటలక్క నా నుడిబట్ట ముట్టుకుంది," అనో, "ఇదిగో వంట యింట్లో! పిల్లి వెళ్లింది" అనో మరీ క్షుద్ర ఛాందసంగా వ్యవహరించేవాడు.

ఓ రోజున రాత్రి ఎనిమిది గంటలకు రామం, పరోజా భోంచేస్తున్నారు. ఏదో పనిమీద బజారుకు వెళ్ళిన వెంకటావధాని అప్పుడు తిరిగి వచ్చాడు. వస్తూనే తిన్నగా నూతి దగ్గరకుపోయి, ధన్ని నీళ్లు ద్రిమ్మరించుకొని, మడిబట్టతో వంట యింట్లో! వచ్చాడు. దంపతులిద్దరూ ఒకరి ప్రక్క ఒకరు కూర్చుని భోజనం చేస్తున్నారు. ఒకరి విస్తరిలోని ఆధరువు మరొకరి విస్తరిలో! విసురుకోవడమూ, ఒకరు ఎంగిలి చేసినవీళ్లు మరొకరు త్రాగడమూ.... ఈవిధంగా వుంది భోరణి!

"ఛీ!" అన్నాడు వెంకటావధాని-వంట యింటో ప్రవేశిస్తూనే "అతి నిటే! అమ్మాయ్! ఇద్దరూ ఒక్కసారే కూర్చుని భోం చెయ్యడమేగా? నువ్వు కాస్సేపు ఆగలేవూ? మనకేం దొరలమా? మన దెంత శ్రోత్రియ కుటుంబం! ఎంత పరువు ప్రతిష్టలు కల వంశం! తిప్పకాదూ? ఛ్ఛ! రోజులు మారిపోతున్నాయి! నా లాంటి ఆచార పరులకిది కాలం కాదు!" అన్నాడు

భార్యాభర్తలిద్దరూ ముఖాలు చిన్నబుచ్చుకున్నారు పరోజ విస్తరి ముందునుండి లేవబోయింది. ఆమెను ఆపవారిస్తూ—"అదేమిట మ్మాయ్! నీకూడా వామీద కోపం వచ్చిందా? అర్థాకలితో లేచిపోతున్నావేం? నాకు యిదో పాపం అంటగట్టాలని చూస్తున్నావేటి? ఉహూ! అలా వీల్లేదు! కడుపునిండ కుడాలేస్తే—పెద్దవాణ్ణి! తండ్రిలాంటివాణ్ణి—వన్ను చంపుకు తిన్నట్లే!" అన్నాడు. దంపతులిద్దరూ భోంచేశారేకాని వాళ్ళ నవ్వులు పూర్తిగా, తెలియని బాధతో, గిలగిల మని కొట్టుకున్నాయి.

"అబ్బాయ్! ఇది చూడూ! బంగారమేనా?" అంటూ - ఓ వస్తువు అందిచ్చాడు వెంకటావధాని. రామం దాన్ని అందుకుని దీపపు వెల్తురులో పరీక్షించాడు. అది వాలుగు పేటల బంగారు చంద్రహారం నాలుగైదు తులాలుంటుంది.

"బంగారమే! ఎక్కడిదీ?" అన్నాడు రామం. ఆ వస్తువును తిరిగి వెంకటావధానికి యిచ్చేశాడు.

"బంగారమేకదా! నేనింకా ఏ ఇత్తడివో అనుకున్నా! అందుకే అనుకుంటా కాకినాడలంలో కాళిదాసు ఓ చోట "వేదాభ్యాస జడః కథనం విషయవ్యావృత్తి కౌతూహలం" అన్నాడు. ఎంతగా లోకంలో వున్నా వేదం చదువుకున్నవాడు తెలివికుడు కాలేడు" అన్నాడు వెంకటావధాని

భార్యాభర్తలిద్దరూ ముఖముఖాలు చూచుకుని తిమలో తామే నవ్వుకున్నారు.

"ఎక్కడిది బాబాయ్! ఈ వస్తువూ?" అంది పరోజ-నాలుకతో పెదవులు తడుపుకూ.

"బజారునుండి వస్తోంటే కృష్ణకాలవ బ్రిడ్జిదగ్గర దొరికింది. ఏదమ్మాయ్! ఇలారా!"

పరోజ వెంకటావధాని దగ్గరకు వెళ్ళింది. అతను ఆ చంద్రహారాన్ని పరోజ చేతికి అందిస్తూ "అది నీ మెడలో వేసుకో అమ్మా!" అన్నాడు "నాకెందుకు బాబాయ్"అంది పరోజ

"దానికి ఓ చంద్రహారం వుంది రెండే! మీరుంచుకోండి!" అన్నాడు రామం.

కాని ఆ దంపతులకి ద్దరకూ లోలోపల ఆ వస్తువుమీద ఆశలేకపోలేదు. శాంతా కవకాలమీద ఆశాపాశాలు త్రెంచుకోవడానికి వాళ్లు కుకనుహర్షులా? పరమహంసలా?

"అలా అంటేనే నూరుకు నేదిలేదు నాకు పిల్లా, చిక్కా లేనేలేదు కదా! పరోజే నాకూతురు! నువ్వే నా అల్లుడివి!" అన్నారు వెంకటావధాని పరోజ ఆ వస్తువు మెళ్లో వేసుకుంది "చూచావా? నువ్వు హక్కుత్తూ లక్ష్మీదేవిలా వున్నావమ్మా! ఏదో నిన్ను చూచి అయినా నేను పిల్లలు లేనిలోటు భర్తీచేసుకోగలిగాను" అన్నాడు వెంకటావధాని. పాపం! అనాయకుడు!

వెంకటావధాని నాటిరాత్రి రెండింతలుగా భోంచేశాడు! ఎంతో తృప్తి! ఎంత సంతోషం!

నాటిరాత్రి ఆ వూళ్లో ఓ సినిమా హాలులో వాహినివారి "యోగి వేమన" చిత్రం. "సినిమాకు వెడదాం! రాండి!" అన్నాడు రామం. పరిస్థితులనుబట్టి పరమలోభికూడా ఒక్కోసారి దానకర్ణుడౌతుంటాడు!

"ఛీ! ఛీ! నేను పుట్టి నలభైయేళ్లయింది కాని సినిమా ఎలాంటిదో యెరగను అడ్డమైనవాళ్ల మధ్యా కూర్చోవడమంటే నాకు మహాచెడ్డ అసహ్యం! మీరిద్దరూ వెళ్లి కలండి!" అన్నాడు వెంకటావధాని.

దంపతులిద్దరూ "పసేమిరా! బస్తీనే కాని వీల్లేదు!" అని మొండిపట్టు పట్టారు. ఆ ఖరుకు వెంకటావధానికి వెళ్లక తప్పలేదు ఇంటిదగ్గర వంటలక్క—ఏకైవెళ్ల వితంతువు—కాపలా వుంది.

అట మొదలైన ఓ అరగంట తర్వాత వెంకటావధాని "నాకు మహాచెడ్డగా తలనొప్పి వచ్చింది. మీరు అటంతా చూచి యింటికిరండి! నేను పోతున్నా" అన్నాడు. సినిమా చాలా బాగుంది మధ్యలో వెళ్లిపోవడానికి రామానికి, పరోజకూ మనస్కరించలేదు వెంకటావధాని యింటికి వెళ్లిపోయాడు.

'రెండవ ఆట వదలిపెట్టేసరికి ఒంటిగంటఅయింది. రామం పరోజా ఇంటికి చేరుకునే సరికి యింటి తలుపులన్నీ బార్లగా తెరచి వున్నయ్. లోపల, పడకగదిలో వంటలక్క కోరూ, కాళ్ళూ, చేతులూ బలమైన త్రాళ్లతో కట్టబడివున్నాయి. వంటనే వాళ్లకళ్లు డబ్బుపెట్టెమీదకు వెళ్లాయి. ఇద్దరూ ఒక్క అంగవేసి పెట్టె దగ్గరకు పరుగెత్తారు. ఇంకేముంది? సర్వస్వాశమై పోయింది!

డబ్బు పెట్టె మరుతాళం చెవితో తీయబడివుంది. ఒక బంగారపు వడ్డాణమూ, ఒక పెద్ద కట్టకాసుల పేరూ, రెండు చంద్రహారాలూ, కొంత చిల్లర సామానూ, అయిదు వేల రొక్కమూ-మొత్తం పదివేల ఆస్తి! ఆ దుర్ముహూర్తంలో కాళ్లు వచ్చాయి భార్యాభర్తలు కాశీతీర్థయాత్రకు బయల్దేరారు

"నేనే ఈపని చేశాను! చేతిపైతే నన్ను క్షమించు! ఎలా మారిపోతే నన్ను క్షమించు! ఎలా మారిపోతే నన్ను క్షమించు!" అని ఓచిన్న చీటీమీద వ్రాయబడివుంది.

ఇద్దరూ పెట్టెదగ్గరే నిలువునా కూలబడిపోయారు కాని- వంటలక్క బంధనాలను విప్పాలన్న జ్ఞానమే ఒక్కరికీ లేకపోయింది

ఒక వాడు

(5-వ పేజీ తరువాయి)

ధారి చూసుకోవుంటాం "అన్నాను. ఇంతకీ చెప్పేదేంటంటే గొప్పపోతు పందాలో ఈ వూరిలో కిష్టిగాడిదే అగ్రతాంబూలం" అని ముగించింది చిట్టి. కిష్టిగాడికిమాత్రం దానిమీద కోపం కొంచెమయినా తగ్గలేదు.

"కానీకి రెండుకమా అన్నయ్యా కొబ్బరుండలు?" వెంటనే వాడు అడుగుతున్నాడు. "కాని, ఇదం చేసిందో తెల్సా? ఆ కాని దగ్గర రెండు కొబ్బరుండలు కొట్టేసి వాట్లోంచి ఒకటే మింగేసింది. ఇంకొకటి నాకుచూపించి తినకి ఆ ఒకటే దొరికిందని మళ్ళీ అందులో పగం తినేసింది. ఇప్పుడు ఆ కాణి దగ్గరనుంచి"కొబ్బరుండలు తీసుకొని" అంది నువ్వు వివ్వావు కదూ? ఇంతా గుండు వాచేటట్టు డింక్కీలు కొట్టింది నేను. కాని తినుమాత్రం ప్రక్కని నిలబడి చూస్తూ ఒకటిన్నర కొబ్బరుండలు కాజేసింది. చూపావు రా?" అంటూ ఫీర్యాదు చేపాడు తమ్ముడు.

"హేం! నే నెక్కడన్నా" వంది చిట్టి.

"నిజంగా చెప్పు నువ్వు అనలేదూ ఇప్పుడు? చూపావురా అన్నయ్యా ఇప్పటికిప్పుడే ఎట్లా జమాయిస్తాంరా అక్క" అని సుబ్బులువైపు తిరిగి.

"ఔనే సుబ్బీ పోనీ నువ్వు చెప్పు." ఇప్పుడిది "కొబ్బరుండలు" అని అనలేదట్రే" అని దానిని అడిగాడు. ఇక సుబ్బి పందిగ్గంలో పడింది. నిజం నెలితే తిన వేస్తానికి కోపం వస్తుంది చెప్పకపోయిందంటే కిష్టిగాడు చావదన్ని చెవులు మూస్తాడు. కొంతసేపు ఆలోచించి, గోడమీద పిల్లివాటంగా జవాబుచెప్పి యుక్తిగా తప్పుకుందాం అనుకుంది.

"అదేమో బాబు నేనినలే పరిగ్గా" అంది.

"ఆ మాట చెప్పటానికి అంత ఆలోచన దేనికి? నువ్వు వివలేదుకదూ?" కిష్టిగాడు పల్లుబిగిస్తూ అన్నాడు. "నీకా, ఉండుండు చెప్తాను. మొన్న మా వంటింట్లో నన్ను వంగోమని నా మీదికెక్కి అల్లప్పెట్లోంచి చేడడబ్బులు కొట్టేపావు కదా, అది చెప్తాను మీ అమ్మతో. అప్పుడు నీ పాకం కుదురుతుంది."

"ఆఁ చెప్పు మేంపట్టుక ఊరుకుంటా వేమిటే? మేంకూడా చెప్తాం కదే?" అంది సుబ్బులు కిష్టిగాడివైపు చూస్తూ కిష్టిగాడికి కోపం ఆగింది కాదు.

"ఏంటే; ఏమిటీ చెప్తారు? మీరా తత్తి!" అన్నాడు కోపంతో గుడ్లురుముతూ

"అదే; అల్లదే" సుబ్బులు చిట్టికి హింట్ ఇస్తూ అంది "మీతోటలో నూతిదగ్గర.....అంటుమా....."

"ఓహో! అదా?" చిట్టివప్పట్లు చరుస్తూ అంది" చెప్పేసేదా? చెప్పు ఏంరా కిష్టీ-చెప్పమన్నావా?"

"మీ తోటకో.. నూతిదగ్గర..... అంటు మా..." తమ్ముడు సుబ్బుల్ని వెక్కిరిస్తూ అన్నాడు" ఏమిటే నూతి దగ్గర? చెప్పకో ఏంటి చెప్పకుంటావో, నా కేం భయమనుకున్నావా?"

"అట్లాగేం? అయితేఉండు, ఔనే సుబ్బులు వీడేదో మాజోరుగా తల ఎగరేస్తున్నాడు; మా పిద్దాం మన తడాఖా!" సుబ్బుల్ని తమ్ముడిని ఓ మారు చూసి చిట్టి ప్రారంభించింది

"మొన్న నేమయిందో తెల్సా అన్నయ్యా? మొన్న సాయంత్రం నువ్వు శేషుబాబా మనమంతికి అవతలి ప్రక్క అంటుమామిడిచెట్టు వుంది చూశావూ, దానికింద కూర్చుని మాట్లాడుకున్నారు..."

"ఎప్పుడన్నావూ, మొన్న నా?" చిట్టి ఏరోజు సంగతి అందో నాకు తెలియలేదు.

"మొన్నరా నిన్నకాక మొన్న, శేషుబాబ మనయింటికి వచ్చినప్పుడు చోడిపిండిజావ పలచగా కలిపి పంచదార వేసి ఇచ్చాంకదూ. అప్పుడు మన ఇంట్లో హార్లిక్సు చాలా బాగుంటుందని మీరోగ్లాసుడుకూడా అడిగి గొట గొటమని తాగేశాడు. కాని తరువాత అది హార్లిక్సుకాదని తెలిసాక ఒకంత టికిగాని మ్మింగక చివరికి తెల్లబోయాడు."

"ఓస్, నీఇల్లు బంగారం కాను! ఆరోజుసంగతా? నిన్నకాక మొన్నం టూ వేం-మరికి? మొన్న బుధవారం నాడు, ఇవాల్టికి నాలుగురోజులయాయి." అన్నాను. చిట్టి మళ్లీ ప్రారంభించింది

"ఏమాయయితే? ఆ వేళపాయంత్రం నువ్వు శేషుబాబ మనతోటలో నూతి దగ్గరకున్న అంటుమామిడిచెట్టు కింద కూర్చుని సిగరెట్టు కాల్చుకుంటూ... చిట్టి పడిగా అంతవరకూ ఆ నేపరికి నాకుండేలు దడదడమన్నాయి. అందులోనూ గొంతెత్తి కేకలూ పెట్టి అప్పటికి ఇంట్లోఉన్న నాన్నగారు వింటే ఇంకేమయినా ఉంది?.

"మాఅమ్మవికడ్డూ కాస్త కోరు తగ్గించి చెప్పమ్మా నాన్నగారు నిద్ర పోతున్నారు కాబోలు, లేచిపోతాగు" నేను బ్రతిమాలుతూ అన్నాను. చిట్టితో. నిజానికి మధ్యాహ్నంపూట పడుకోటం నాన్నగారికి అసలే అలవాటులేదు. పరకదా ఇంకోకరు నిద్రపోయినా ఒప్పుకోరు. కాని అట్లా చిట్టితో చెప్పకపోతే నాశం దా రం పట్టాను-వెంకటావధాని" అని ఓచిన్న చీటీమీద వ్రాయబడివుంది.

ఇద్దరూ పెట్టెదగ్గరే నిలువునా కూలబడిపోయారు కాని- వంటలక్క బంధనాలను విప్పాలన్న జ్ఞానమే ఒక్కరికీ లేకపోయింది

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

నవంబరు 23-వ తేదీ మొదలు నవంబరు 29 వ తేదీ వరకు

గ్రహ స్థితి

రవి - వక్రబుధుడూ (వృశ్చికం) కుజుడూ రాహువూ (మకరం) గురువు (మేషం) శుక్రుడు (ధనుస్సు)శని (26 వరకు కన్య, తర్వాతి తులు) చంద్రుడు (మకర, కుంభ, మీన మేషాల్లో.)

రాశ్యంతర గ్రహయోగము

24 రవి-కుజ, బుధ రాహు (త్రికోణదోషం). 26 బుధ గురు (షడష్టకం)

మార్కెటు మార్పులు

24, 25 ల్లో బెండి, బంగారములూ-వాటాలూ, వేరుశెనగలూ, ఆవిశలూ, ఆముదాలలో - స్వల్ప తేడా మార్పులున్నవి. శని-రాశి చలనం తాత్కాలికంగా తేజీ చూపి వెనుక ముందం కలిగించకలదు. వాయిదా మార్కెట్లలో - జాగ్రత్త అవసరం.

జ్యోతిష విశేషములు

28 తేదీ పంచాంగములలో 8-4-26 సంవత్సరాలకు క్రమిణా బలము ఎక్కువ.

మిలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈ వారంలో 28 పాయంత్రం శని దేవుని రాశిచలనం వచ్చే 30 మాసాలల్లో మనస్సును అతి చంచలంగా యుంచుతుంది ఇతర గ్రహమార్పులను బట్టి శుభాశుభ ఫలితములు మారుతూ యుంటవి. 23, 28, 29 ప్రయాణానికి కాస్తా బయటపడుతుంది. అదివాగోల. బహుశా కిష్టిగాడు ఇది గ్రహించాడో ఏమో! నేను చిట్టితో అటా చెబుతూంటే విని చిన్నగా నవ్వుకున్నాడు. చిట్టి మళ్లీ ప్రారంభించింది ఈమారు కొంచెం గొంతు తగ్గించి.

"ఆఁ అయితే ఆవేళ నువ్వు శేషుబాబ పీకర్ ...".

"చూడమ్మా చిట్టీ ఆ మాట అంతగా అవుసరమైనది కానిదయితే విడిచిపెట్టి తక్కింది చెప్పమ్మా" అని అంటూ నా చిట్టి చెబుతున్నదానికి మళ్ళీ అడ్డురాకలసి వచ్చింది. అది ఎంత కొంతు తగ్గించిన్నా, ఆమాట ఆవేదికి మాత్రం చిట్టి ఎలుగెత్తి అరచి అంటూన్నట్టు నా కనిపించింది.

"ఆఁ, అయితే, మీ రీద్దరు అక్కడి నుంచి వెళ్లిపోయిన తరువాత మన కిష్టిగా.. "

"ఏంటే; "అయితే, గియితే" అనుకుంటూ చెప్పవద్దని అన్నయ్యే అంటూ వుంటే" చిట్టి జడపట్టుకొని, ఓ జాడింపు జాడిస్తూ అన్నాడు తమ్ముడు.

"సరేలేరా నా శేషం నేను చెప్తాను" అని జడ వదిలించుకొని చిట్టి మళ్ళీ సాగించింది" మీరు వెళ్లిపోయాక ఈ కిష్టిగాడు ఏం చేశాడో తెల్సా అన్నయ్యా?..."

"ఏమిటే చేసాను?" కిష్టిగాడు మళ్ళీ అడ్డువచ్చాడు. "విన్రా నే నే చెప్తాను అక్కడొరాయి ఉంటే తీసి పలకబారినవి చూసి రెండు మామిడికాయలు కొట్టి వీళ్లకి ఇయ్యకుండా నే నొక్కడినే తినేసానురా. వీళ్ళకి ఇయ్యలేదని ఇంత హంగామా చేస్తోంది అక్క అంతే!"

"అది కాదన్నయ్యా..." చిట్టి ఇంకేదో చెప్పబోయింది కాని ఇంతలో తమ్ముడు మళ్ళీ అందుకున్నాడు.

"మళ్ళీ ఏమిటీ" "అది కాదన్నయ్యా ఇది కాదన్నయ్యా" అనుకుంటూ నీ హామవసుంటాల పేట తీసి ముఖం బ్రద్దలు కొట్టగలను చూసుకో మళ్ళీ నోరెత్తావంటే" అంటూ ఆ పీట మీద సుబ్బులు పేర్చిన చింతపిక్కలు చెదరగొట్టి, దానిని చేతితో పట్టుకొని, భీముడిలా నిల్చున్నాడు. దాంతో చిట్టి ఏడుపు ప్రారంభించింది. ఓచ్చొచ్చి విషయం విషమించి పోట్లాటలోకి దిగింది ఇక అట్టే తటస్థంగా ఉంటే మరీ విషమిస్తుందనుకొని కలుగజేసుకోక తప్పింది కాదు పయిగా వాకు నిద్ర ముంచుకొస్తోంది ఘోరంగా.

"ఏంరా, కిష్టీ, మరీ పెద్దమీరి పోతున్నావ్ వీపు దురదేస్తూందేరా? ఆ పీట అక్కడ పడేసి ఛో! పెద్దవా, ఒచ్చానంటే వళ్ళు హూణం చేసి ఒదిలిపెడతాను కదులు!" అంటూ ఉరిమేసరికి తమ్ముడు పడవలోకి దారితీసాడు. చిట్టిమాత్రం ఏడుస్తూ అక్కడే కూర్చుండిపోయింది

"ఊరుకోఅమ్మా, చిట్టీ, ఊరుకో" చిట్టిని ఓదారుస్తూ అన్నాను

"తమ్ముడేదో చిన్నతనం కొద్దీ అట్లా అన్నే పిడుస్తారమ్మా ఎవరయినా? ఛీ!"

"చూడన్నయ్యా మరి ఎట్లా చేసాడో" చిట్టి చెక్కుతూ అంది-

"నేను నీకు చెప్పదలచుకుంది పూర్తిగా చెప్తే వాడికి తమ్ములుతప్పవని"

"నాకు తెలుసులే నువ్వు చెప్పదలచుకున్నది నువ్వు, సుబ్బులు అడుకొండి ఆ పిక్కలుకూడ తీసుకొని, ఆవక చేను తమ్ముణ్ణి కోప్పడకొనులే" అని చిట్టిని ఓదార్చి నేను కుర్చీనుంచి లేచి గబగబా గదిలోకి వెళ్ళి చూతలో దాచిన సిగరెట్టుపెట్టె తీసి చూశాను. రెండు సిగరెట్లు గల్లంతు.

పెద్దవాడు తప్పకోవను బడితే, వాణ్ణి అనుకరించి చిన్నవాడుకూడా చెడిపోతాడు-ఈ క్షణంతో ఈ సిగరెట్లకు స్వస్తి-వలిలిగా నుంచేసి, కన్నగా, కిటికీలోనుంచి వీధిలోకి విసిరాను తేరాను.

కొంత తగ్గుతుంది. కుటుంబ పరిస్థితులు యథాతథంగా యుంటవి. 28 క్రమతో కూడిన ప్రయాణం. మనస్సునకు నిలకడ తగ్గదు, అజాగ్రత్తమూలాన పొరపాట్లూ కలుగుతవి. 24, 25 ల్లో ఇరుగు పొరుగుతో కలహం మనోవిచారం అజాగ్రత్త 26, 27 ల్లో పరిస్థితుల్లో నిలకడ కలుగుతుంది పొరపాట్లు పర్దుకొనవ కలుగుతాయి.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ రాశ్యధిపతి శని దేవుడు 25 తేది సాయంత్రం తొమ్మిదవ రాశిలో ప్రవేశించకలరు. గత 30 మాసాల్లో యున్నంత బాధయుండదు. క్రమిణా పరిస్థితులు పరయ్యే మార్గంలోనికి రాగలవు. వృధా ఆలోచనలతో మనస్సును పాడు చేసికొనవద్దు. క్రమిణా ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. 23 స్పెక్యులేషన్ పెట్టుబడులూ వదలండి. 24, 25 ల్లో మిత్రులను కలుస్తారు. పొరపాట్లు అర్థం అవుతవి. 26, 27ల్లో నిలకడ యుండదు. 28, 29 ల్లో పరిష్కారాలూ ప్రయాణం జరుపండి.

మీనం (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో వ్యయాధిపతి 25 పాయంత్రంనుండి అష్టమరాశి సంచారం చేస్తారు. వచ్చే 30 మాసాలలో పరిస్థితుల్లో కొంత తారుమారు కలుగుతుంది. తిరిగి జాగ్రత్తపడడంమంచిది ప్రస్తుతం గురు అనుగ్రహంవల్ల పొరపాట్లు పర్దుబాటు పొందుతవి.ఆర్థికంగా కొంత మేలు కలుగుతుంది. 23 స్పెక్యులేషన్ పెట్టుబడులూ లాభించకలవు. 24, 25 ల్లో ఆకస్మికంగా ధనవస్తువుకలిగే సూచనలున్నవి. 26, 27 ల్లో మిత్రులను కలుస్తారు. ప్రయాణ పరిష్కారాలు చేయవచ్చు. 28 మిత్రసహాయం అనోభ్యం.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో 25 పాయంత్రం శని దేవచలనం వచ్చే 30 మాసాలలో అంతి సంతృప్తికర మైనదికాదు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల్లో పొరబాట్లు చేస్తారు. పలుమారు అనారోగ్య కారణాలవల్ల డబ్బు కర్చు అవుతుంది. 23 పరిస్థితులు అగమ్యంగా యుంటవి. అవకాశాలు వారవిడుస్తారు. 24, 25 ల్లో అనవసర భయసందేహాలు కలుగుతవి. 26, 27 ల్లో అన్ని వ్యవహారాలలోనూ విసుగు ఎక్కువ వారాంతంలో ప్రయాణాను కూలత కలుగుతుంది.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో మీకు శుభసందేశం! మీరు యింతవరకూ పడిన శ్రమకు తగిన ఫలితం క్రమిణా వచ్చే 30 మాసాలలో కలిగితీరుతుంది. ఇతర గ్రహసంబంధాన్ని బట్టి పరిస్థితులు గమనించి నుండుకుపొండి. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. 25 పాయంత్రం శని దేవునికి ఒక్క నమస్కారం మరువక చేయండి. 23 జాగ్రత్తవల్ల వ్యాపార స్పెక్యులేషనలో అవకాశాలుగ్రహింపవచ్చు. 24, 25 ల్లో ప్రయాణం మిత్రులవల్ల సహాయం కలుగుతుంది. వారాంతంవరకు పరిస్థితులను గమనించియుండండి.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో 25 పాయంత్రం శని దేవత చలనం మీకు క్రమిణాకొన్ని శ్రమలను తగ్గించకలదు. వివాకుటుంబ ఆర్థిక వ్యవహారాలను ఇతరులపై వదలి దూరంగా యుండడం మంచిది. ఇతర గ్రహసంచారాన్ని అనుసరించి కొంత మార్పులు కలుగుతవి 23 ఏ వ్యవహారాలలోనూ తొందరపడ్డు. 24, 25 ల్లో పెట్టుబడులూ పరిష్కారాలూ అనుకూలంగా మారుతవి. 26, 27 ల్లో ప్రయాణం ఇతరులద్వారా జరుపకలసిన వ్యవహారాలూ జరుపుకొనండి. 28 కారణం లేని పేచీలు కలుగుతవి.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 25 పాయంత్రం శని రాశి చలనం వచ్చే 30 మాసాలలో ఇరువైపులా ఫలితాన్ని సూచిస్తుంది అప్పులు చేయవలసిన పరిస్థితులు కలుగుతవి. శుభ పుణ్యకార్యాలు జరుపకలుగుతాయి. 25 పాయంత్రం వరకూ విశ్ర